సాక్షి 24|7

కర్నూలు

సోమవారం 1-1-2018

మంత్రి అఖిలకు 'నూతన' షాక్!

- ఏవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు
- హాజరైన మంత్రి బంధువులు, ముఖ్య అనుచరులు
- ఫోన్లు చేసి వెళ్లొద్దని చెప్పినా పట్టించుకోని వైనం
- అభివృద్ధి పనుల ఆశ చూపినా ఆగని టీడీపీ కార్యకర్తలు
- ఆళ్లగడ్డలో బలం పెంచుకునేందుకు ఏవీ యత్నాలు
- అధికార పార్టీలో రోజురోజుకూ పెరుగుతున్న విభేదాలు



-3లో ▶

దళితుల గ్రామ బహిష్కరణ

వివరాలు మెయిన్‌లో..



కోటి ఆశలు.. కొత్త ఊసులు

ఆదివారం అర్ధరాత్రి రాజ్ విహార్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో యువత

భూమి మనకు ఆదర్శం...
ఎన్ని కరువులొచ్చినా చిగురించే
ఆశను కోల్పోనందుకు..
నది మనకు స్ఫూర్తిదాయకం..
ఎన్ని అడ్డంకులు ఎదురైనా
గమ్యాన్ని చేరుకునేంత వరకు
విశ్రమించనందుకు
సూర్యుడు మనకు చైతన్య దీపం
నిత్యం ప్రాణ కోటిని
మేల్కొపుతున్నందుకు..
భూమి..నది..సూర్యుడు..
ఇలా మన జీవన గమనంలో
ఎన్నో ఉత్సాహాలు.. ఉత్తేజాలు
నూతన సంవత్సరం
ప్రారంభాన కోటి ఆశలు..
కొత్త ఊసులు.. ఫలించాలని
కోరుకుంటూ.. అందరికీ
సాక్షి శుభాకాంక్షలు

ఆర్టీసీ డీఎంలకు స్థాన చలనం

కర్నూలు(రాజ్‌విహార్): రోడ్డు రవాణా సంస్థ కర్నూలు డివిజన్‌లో పలువురు డిపో మేనేజర్లకు స్థాన చలనం కలిగింది. ఆర్‌ఎం కార్యాలయంలో పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న బి.సర్దార్‌హుస్సేన్‌ను నంద్యాల డిపో మేనేజర్‌గా బదిలీ చేయగా అక్కడ ఉన్న డీఎం శ్యాం సుందర్ తెలంగాణ ఆర్టీసీకి పంపారు. ఆళ్లగడ్డ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ చిత్తూరు డిపో–2 మేనేజర్‌గా బదిలీ కాగా నెల్లూరు జిల్లా వెంకటగిరి డీఎం కె.రాజశేఖరరెడ్డి ఆళ్లగడ్డకు కేటాయించారు. అనంతపురం పీవోగా పనిచేస్తున్న చంద్రాయుడును కర్నూలు పీవోగా నియమిస్తూ ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాల కొండయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

మంత్రి అఖిలకు 'నూతన' షాక్!

ఆళ్లగడ్డ: నూతన ఏడాది..మంత్రి అఖిల ప్రియకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆమె వెంట ఉన్న అనుచరులు, కార్యకర్తలు ఏవీ సుబ్బారెడ్డి వైపు తిరగడం తలనొప్పిగా మారింది. బంధువులు సైతం మంత్రి మాట వినకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆదివారం..ఆళ్లగడ్డలో నిర్వహించిన నూతన సంవత్సర స్వాగత వేడుక ఇందుకు వేదికగా నిలిచింది.

ఏం జరిగిందంటే..

నూతన ఏడాదికి స్వాగతం చెబుతూ ఆదివారం ఆళ్లగడ్డలో విందు కార్యక్రమం ఏర్పాటు చేశామని..అభిమానులు, టీడీపీ కార్యకర్తలు భారీగా హాజరు కావాలని అధికార పార్టీ నేత ఏవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ విందుకు ఎవరూ వెళ్లవద్దని మంత్రి అఖిలప్రియ తన ప్రధాన అనుచరుడితో కార్యకర్తలకు, బంధువులకు ఫోన్ చేయించారు. అయితే మంత్రి ఆదేశాలను భేఖాతర్ చేస్తూ.. ఆదివారం రాత్రి ఆళ్లగడ్డలోని ఏవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విందుకు 10వేల మంది వరకు హాజరయ్యారు. దీంతో షాక్ తినడం మంత్రి అఖిలప్రియ వంతైంది. మంత్రి ప్రధాన అనుచరులను సైతం విస్మయానికి గురి చేసింది. మంత్రి సొంత బంధువులైన ఎస్వీనాగిరెడ్డి, ఎస్వీ ప్రసాదరెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం చర్చనీయాంశమైంది. ఏవీ సుబ్బారెడ్డి ఫంక్షన్‌ను అడ్డుకోవాలని మంత్రి అఖిల ప్రియన చేసిన ప్రయత్నాలు ఏమీ ఫలించలేదు. '' కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి, మీ గ్రామాల్లో అభివృద్ధి పనులు మంజూరు చేస్తాను.. విందుకు వెళ్ల వద్దు'' అని చెప్పినా ఎవరూ వినలేదు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, గ్రామాల్లోని టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున విందుకు హాజరు కావడం చర్చనీయాంశమైంది. భూమాను నమ్ముకున్న వారికి అండగా ఉండేందుకు ఆళ్లగడ్డలోనే ఉంటానని ఈ సందర్భంగా ఏవీ చెప్పారు.

ఆరా తీసిన మంత్రి...

ఏవీ ఏర్పాటు చేసిన విందుకు ఎవరెవరు హాజరయ్యారు.. వారి పేర్లతో సహా తనకు కావాలని మంత్రి తన అనుచరులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో మంత్రి అనుచరులు విందు కార్యక్రమానికి హాజరై గ్రామాల పేర్లతో పాటు వారి నాయకుల పేర్లు.. ఏ గ్రామం నుంచి ఎంత మంది వచ్చారు వంటి వివరాలు సేకరించి ఎప్పటికప్పుడు చేరవేశారు. తాను చెప్పినా వినకుండా వచ్చిన నాయకులపై ఇప్పటి నుంచి కఠినంగా వ్యవహరిస్తానని మంత్రి చెప్పినట్లు సమాచారం.



మాట్లాడుతున్న ఏవీ సుబ్బారెడ్డి

ఆళ్లగడ్డలో పాగాకు 'ఏవీ' యత్నాలు


దివంగత భూమానాగిరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డిల స్నేహం బలమైంది. వీరిద్దరు ప్రాణ స్నేహితులుగా మెలిగారు. అయితే భూమా మరణించిన తర్వాత భూమా కుమార్తె మంత్రి అఖిల ప్రియ, టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంత్రి ఏవీ సుబ్బారెడ్డిని ఖాతరు చేయకపోవడంతో ఆళ్లగడ్డలో ఆయన తిష్టవేశారు. తన బలాన్ని అధికార పార్టీ నేతల దృష్టికి తీసుకొని వెళ్లి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. ఏదేమైనా మంత్రి అఖిల, ఏవీ సుబ్బారెడ్డిల మధ్య ఉన్న విభేదాలు ఈ విందు కార్యక్రమంతో మరోసారి బట్టబయలయ్యాయి.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

డ్రామా శిక్షణ కేంద్రాలు

శాంతి చిత్రకళా సమితి	9963368579
లలిత కళాసమితి కళా సమాజం, సి-క్యాంప్	270667
విశ్వ కళా సాహితి సమితి, మార్కెట్ యార్డు వద్ద	94940 48992
కళావాహిణి, రైల్వే స్టేషన్ వద్ద	93945 15510
మారుతి కళాసమితి, రైల్వే స్టేషన్ నీళ్ల ట్యాంకు వద్ద	99087 19635
గురు రాఘవేంద్ర కళాసమితి	93999 74247
రంగ మాధురీ కళాసమితి, గురు బ్రహ్మనగర్	98662 11571
నవరస నాట్య కళాసమితి	97016 04727
శివ వెంకటసాయి కళాసమితి	99087 19635
రంగస్థల కళాకారుల సంక్షేమం, త్రిలింగ భవన్ పాతబస్టాండ్	96762 35517

సంగీత కళాశాలలు

ప్రభుత్వ శారద సంగీత కళాశాల, ఎన్ఆర్‌పేట	221860
శ్రీ సాయి సరస్వతి సంగీత నిలయం, శ్రీ నగర్ కాలనీ	97045 75159, 98856 59123
శ్రీ సాయి సంగీత నిలయం	99088 64168
ప్యాషన్ మ్యూజిక్ అకాడమీ	99598 57659

డ్యాన్స్ శిక్షణ కేంద్రాలు

నృత్యజ్యోతి డ్యాన్స్ శిక్షణా కేంద్రం, గాంధీ నగర్	97039 93841
న్యూ పవర్ డ్యాన్స్ అకాడమీ, శకుంతల కళ్యాణ మండపం ఎదురుగా	98491 58848
సాయి గణేష్ నృత్య కళామందిర్	9949798717
కర్నూలు సైక్లోన్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్	9949812212

మ్యూజియం

పురావస్తు శాఖ ప్రదర్శనా కేంద్రం, గౌరి గోపాల్ ఎదురుగా, కిసాన్ ఘాట్	279708

ఆడిటోరియాలు

సునయన ఆడిటోరియం, కలెక్టరేట్	277168
లలిత కళాసమితి, సి-క్యాంప్ సెంటర్	270667
మున్సిపల్ ఓపెన్ థియేటర్, పాతబస్టాండ్	98499 08499
అంబేద్కర్ భవన్, రాజ్‌విహార్	98499 03641

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్స్ఛేంజ్	252198
కలెక్టరేట్ ఎక్స్ఛేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్స్ఛేంజ్	232198
బి-క్యాంప్ ఎక్స్ఛేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్స్ఛేంజ్	242198
ఎస్ఏపీ క్యాంపు ఎక్స్ఛేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి-క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

హస్త కళలు

విష్ణు హాండీక్రాఫ్ట్స్ ఎంపోరియం	249887

ఎమర్జెన్సీ సర్వీసెస్



పోలీసు	100
అంబులెన్స్	108
అగ్నిమాపకం	101
నేర నిరోధక విభాగం	1090
ట్రాఫిక్ సహాయం	1073
విద్యుత్ ఫిర్యాదులు	155333
ఆరోగ్య సమాచారం	104
ఫ్రీ సర్వీస్ (ఆరోగ్యం)	102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్	255423
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్	255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్	229294
ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్	223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్	255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255513
సాయి ఫార్మసి (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255065
అపోలో బుధవారపేట	279735
అపోలో గాంధీ నగర్	278968
అపోలో వన్‌టౌన్	243001
ఆర్‌కె మెడికల్ హాల్(కర్నూలు హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్)	255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన	9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి	9440627214
ఎస్పీ కార్యాలయం	225700
ఎ.ఎస్.పి	94407 95501
కర్నూలు డీఎస్పీ	9440795511
కంట్రోల్ రూం	100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్	220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్	240012
టు టౌన్ పోలీస్ స్టేషన్	220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్	277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్	259462
నేర పరిశోధనా కేంద్రం (సీసీఎస్)	220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్	237133

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రోగులకు చికిత్స చేస్తారు

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	డా.సుధాకర్
14	జనరల్ సర్జరీ	డా.కృష్ణానాయక్
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	డా.జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	డా.జీఎస్.రామప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ)	డా.శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	డా.రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	డా.ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	డా.ఉషారాణి
29	అంటువ్యాధులు	డా.శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	డా.రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	డా.ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజి	డా.శ్రీనివాసులు
24	ప్లాస్టిక్‌సర్జరీ	డా.మంజులాబాయి
26	గ్యాస్ట్రోఎంట్రాలజి(జీర్ణాశయ వ్యాదులు)	డా.శంకర్‌శర్మ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 1952	రూ. 4251
పొద్దుతిరుగుడు	రూ. 2759	రూ. 2951
ఆముదం	రూ. 3780	రూ. 4016
వాము	రూ. 3400	రూ. 10680
ఉల్లి	రూ. 1410	రూ. 3320
వట్టి మిర్చి	రూ. 1550	రూ. 8550
శనగలు	రూ. 4060	రూ. 4151
కందులు	రూ. 4029	రూ. 4355
మొక్కజొన్న	రూ. 1150	రూ. 1232

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ.3689	రూ.5455
వేరుశనగ	రూ.2189	రూ.4092
పొద్దుతిరుగుడు	రూ.2781	రూ.2901
ఆముదాలు	రూ.3450	రూ.4032

ఫోన్: 08512-252620

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	- ఖాళీ లేవు
రూ.50 గదులు	- ఖాళీ లేవు
రూ.100 గదులు	- ఖాళీ లేవు
రూ.500 గదులు	- ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గౌరవ్నాయు వాతావరణం

గరిష్టం కనిష్టం

30.8°/16.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్కైఫ్ట్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

కర్నూల్ వైద్య చరిత్రలోనే కర్నూలు "మైక్యూర్"



ప్రారంభించిన అనతి కాలంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందరికి అందుబాటులోకి తెచ్చింది. కర్నూలులోని కొత్తబస్టాండ్ సమీపంలోమైక్యూర్ హాస్పిటల్ హైదరాబాద్, చెన్నై, ముంబై, బెంగుళూరు వంటి కాస్మోపాలిటన్ వైద్యసేవలు కర్నూలులోనే లభించడం గమనార్హం. ఆటో వారి దగ్గర నుండి అందరికి అందుబాటులో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని అత్యంత అనుభవం కల్గిన డాక్టర్లచే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని మైక్యూర్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ చైతన్యకుమార్ గారు తెలిపారు. అంతేగాకుండా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు (టీచర్స్, ఆటోడ్రైవర్స్, పెన్షనర్స్ మొ॥గు వారికి) నిర్వహించామని, నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. 24 గంటలు డాక్టర్లు ఇక్కడ అందుబాటులోనే ఉండడం వల్ల పేషెంట్లకు డిలే కాకుండా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు, హార్ట్ ఎటాక్ వచ్చిన పేషెంట్లకు అనుభవం కలిగిన నిపుణులచే అందిస్తున్నారు. అంబులెన్స్, ఐసియు వంటి సౌకర్యాలు 24 గంటలకు అందుబాటులో ఉంచుతుఆన్నరు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట సేవలు అందుబాటులో ఉంచుతున్నారు. తమ నాణ్యతాపరమైన వైద్య సేవలకు గుర్తింపుగా ఐఎస్ఒ సర్టిఫికేట్ 2017 అందుకున్నామని చికిత్సలలో సందేహాలుంటే సెల్ 80081 04166ను సంప్రదించవచ్చని తెలిపారు. దశలవారీగా అన్ని వర్గాల వారికి వీరి వీరి అకేషన్స్‌ను బట్టి ఉచిత క్యాంప్‌లు, సేవలలో తగ్గింపులు రాయితీలు ఇస్తామని తెలుపుతున్నారు. ఆసుపత్రిని స్వల్పకాలంలోనే ఈ స్థాయిలో విజయవంతం చేసినందుకు కర్నూలు జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ రంగంలో ధీటైన రారాజు ఎస్కార్ట్ - శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రాక్టర్స్



దాదాపు 15 సం॥లుగా కర్నూలు నగరంలో నాణ్యమైన మేలెన్నిక గన్న ఎస్కార్ట్ ట్రాక్టర్స్ సేల్స్ రంగంలో అగ్రగామిగా రాణిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రాక్టర్స్. నాణ్యతలోను, సర్వీసులోను రాజీలేకుండా కస్టమర్లకు విశిష్ట సేవలందించడంలో అగ్రగామిగా ముందుంది. ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ పథకం ద్వారా ట్రాక్టర్లు ఇస్తున్నారు. రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉండడం ద్వారా ట్రాక్టర్లు, వాటి మైలేజీ వాటి ధరలు ఎప్పటికప్పుడు కంపెనీ వారితో చర్చించి అందరికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకునేలా ప్రయత్నిస్తున్నారు. బ్యాంకర్లతో, ఫైనాన్షియర్లతో మాట్లాడి తక్కువ డౌన్‌పేమెంట్, తక్కువ వడ్డీ తో ధరను అవసరమైన మేరకు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదైనా ట్రాక్టర్స్‌కు సంబంధించి ఏదైనా సమస్య వచ్చినపుడు కేవలం ఒక ఫోన్ కాల్ ద్వారా స్పందించి మెకానిక్ సకాలంలో అక్కడికే పంపి సమస్యను త్వరగా పూర్తి చేస్తున్నారు. ఎస్కార్ట్ కంపెనీకి సంబంధించిన స్పేర్ పార్ట్స్ అన్ని సమయాలలో అందుబాటులో ఉండేలా చూస్తున్నామని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రాక్టర్స్ అధినేత వై.వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సేల్స్, సర్వీస్ మరియు ఇతర వివరముల కొరకు 99085 23189, 86395 32567 ను సంప్రదించగలరు.

ఎయిర్ కండీషన్ రంగంలో తిరుగులేని రారాజు : న్యూ కూల్ కేర్



ప్రముఖ కంపెనీ బ్లూస్టార్ డీలర్‌గా ప్రారంభమై న్యూ కూల్ కేర్ అతి తక్కువ కాలంలోనే తమ సర్వీస్‌తో కష్టమర్ల మన్ననలు పొందుతోంది. అన్‌లైన్ రేట్లకే ఎయిర్ కండీషన్లను విక్రయించడం వీరి ప్రత్యేకత. కేవలం ఒక్క ఫోన్ ద్వారా ప్రాబ్లబ్ తెలుసుకొని కష్టమర్‌కి వెంటనే సర్వీస్ చేయడం ద్వారా కస్టమర్ల అభిమానాన్ని చూరగొంటుందని షోరూమ్ నిర్వాహకులు పి.హుస్సేన్ అలిఖాన్ తెలిపారు. తమ సర్వీసుల కొరకు సెల్ : 98488 91934 ను సంప్రదించవచ్చని తెలిపారు.

సేవారంగంలో కూడా ముందంజలో ఉన్న కర్నూలు యునైటెడ్ క్లబ్



కర్నూలు జిల్లాలో 100 సం॥ల చరిత్ర కలిగిన యునైటెడ్ క్లబ్ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటోందని యునైటెడ్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కె.భీమేశ్వరరెడ్డి గారు తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యమిచ్చే దశగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్య సేవల నిమిత్తం హాస్పిటల్ నిర్వహిస్తున్నామనారు. యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు , లైబ్రరీ విజయవంతంగా నిర్వహిసున్నాము. ఎంతో మంది అనాధలను దత్తత తీసుకొని ప్రతి ఏటా వారిని చదివించే బాద్యత తీసుకున్నాము.

ఆధునిక /నాణ్యమైన వైద్యానికి చిరునామా "మైక్యూర్"

MyCure Hospitals
KURNOOL, ANDHRA PRADESH

ప్రారంభమైన స్వల్పకాలంలోనే అత్యాధునిక వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది మైక్యూర్ హాస్పిటల్స్, కర్నూల్‌లోని క్రొత్త బస్టాండ్‌కు అతి సమీపంలో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలను హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి మహానగరాలకు ధీటుగా అందిస్తుంది. రోగి వచ్చినప్పుడు వైద్యుడిని పిలిచే సాంప్రదాయానికి స్వస్తి చెప్పి పూర్తి సమయం పని చేసే వైద్య నిపుణులకు తోడుగా ఆధునిక సాంకేతికత అధునాతన వైద్య పరికరాలను కలిగి వుండడం మైక్యూర్ ప్రత్యేకత. గుండె వైద్యంలో ఆంజియోప్లాస్టీ, ఫేస్ మేకర్, గుండె రంధ్రాల పూడ్చివేత, బైపాస్, వాల్వ్ రిప్లేస్‌మెంట్ వంటివి వందల సంఖ్యలో జరుగుతుంటాయి. ఆర్థోపెడిక్స్‌లో అన్ని రకాల ఫ్రాక్చర్లకు మోకాలు, తుంటి, భుజం కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు అత్యంత ఖచ్చితమైన ఫలితాలు అందిస్తున్నాయి. ఇతర హాస్పిటల్స్‌లో విఫలమైన శస్త్ర చికిత్స బాధితులకు మైక్యూర్ అడ్వాన్స్ ఆర్థో సెంటర్‌లో రివిజన్ సర్జరీల ద్వారా స్వాంతన చేకూరుస్తారు. ఈ విధమైన చికిత్సలు రాయలసీమలో జరిగే ఏకైక కేంద్రం మైక్యూర్ హాస్పిటల్. అదేవిధంగా అన్ని రకాల వెన్నెముక ఆపరేషన్లు చేయడానికి ప్రత్యేక నిపుణులు అందుబాటులో వున్నారు. పక్షవాతం, జి.బి.సింద్రోమ్, సయాటికా, పార్కిన్‌సన్స్ వంటి పలు రకాల నరాల సమస్యలకు అన్ని రోజుల్లోను నిపుణుల సేవలు ఇక్కడ సిద్ధంగా వుంటాయి. గైనిక్ విభాగంలో పెయిన్‌లెస్ లేజర్ (నొప్పిలేని ప్రసవం), గర్భసంచి తొలగింపు, గర్భాశయ మార్గంలో కణితుల తొలగింపు, ఎక్టోపిక్ ప్రగ్నెన్సీ వంటి అన్ని స్త్రీ వ్యాధులకు అనుభవజ్ఞులైన గైనకాలజిస్ట్ వున్నారు. కిడ్నీ సమస్యలకు అన్ని రకాల ఆపరేషన్లు మెడికల్ మేనేజ్‌మెంట్, డయాలసిస్ కోసం నిపుణులైన వైద్య బృందం మైక్యూర్‌లో ఎల్లపుడు హాజరుగా వుంటారు. ఎండోస్కోపి, కొలనోస్కోపీ, సిగ్మాయిడోస్కోపీ పరికరాల సాయంతో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ (జీర్ణకోశ నిపుణులు), అన్ని రకాల జనరల్ & లాప్రో సర్జరీల్లో (నిపుణులైన) నిష్ణాతులైన సమగ్ర గ్యాస్ట్రో వైద్య బృందం ఈ హాస్పిటల్ ప్రత్యేకత.

24 గంటలు అత్యవసరమైన వైద్యం అందించడానికి ఎమర్జెన్సీ విభాగంలో శిక్షితులైన వైద్య బృందం, పారామెడికల్ సిబ్బంది ఎల్లవేళలా తయారుగా ఉంటారు. ఐ.సి.యూలో ప్రత్యేక శిక్షణ కల్గిన క్రిటికల్ కేర్ నిపుణుల ఆధ్వర్యంలో పాముకాట్లు, కత్తిపోట్లు, ప్రమాదాలు, విషాహారం వంటి కేసులు మహానగరాల్లోని ఆసుపత్రులకు ధీటైన వైద్యం లభిస్తుంది. పూర్తిస్థాయి వ్యాధి నిర్ధారణ కేంద్రం కలిగి వుండడం వల్ల 24 గంటలు మెరుగైన చికిత్సను రోగులకు అందిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS, పేదలకు NTR వైద్యసేవ (ఆరోగ్యశ్రీ), పోలీసు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇన్సూరెన్స్ లబ్ధిదారులకు నగదు రహిత చికిత్సలు పొందే సదుపాయం వుంది. మైక్యూర్ సేవలకు గాను ఐఎస్ఓ సర్టిఫికేట్ 2017 అందుకున్నారు.



కర్నూలు | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి

సెలవు పొడిగించుకున్న గంగాధర్‌గౌడ్

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ మరో నెల రోజుల పాటు సెలవులను పొడిగించుకున్నారు. ఇప్పటికే నెల రోజులకు పైగా సెలవుల్లో ఉన్నారు. విమర్శలు, ఆరోపణలు, విచారణల నేపథ్యంలో మరో నెల రోజులు సెలవుల్లో వెళ్లడం బదిలీ యత్నాల్లో భాగమేనని తెలుస్తోంది.

16న ఇంటర్వ్యూలు

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు రెవెన్యూ డివిజన్‌లో చౌకధరల దుకాణాల డీలర్ పోస్టుల భర్తీకి జనవరి 16న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా ఆర్‌డీఓ హుసేన్ సాహెబ్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇటీవల రాత పరీక్ష నిర్వహించామని, ఇందులో అత్యధిక మార్కులు వచ్చిన మొదటి ముగ్గురిని ఇంటర్వ్యూలకు పిలిచినట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు తమ చాంబరులోనే ఇంటర్వ్యూలు ఉంటాయని, అభ్యర్థులు పోలీసు ఆంటిసిడెంటు రిపోర్టుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు నకళ్లను వెంట తీసు రావాలని సూచించారు. మార్కుల వివరాలను అన్ని తహసీల్దారు కార్యాలయాల్లో, కర్నూలు అర్బన్‌లో ఏఎస్‌ఓ కార్యాలయం నోటీసు బోర్డుల్లో పెట్టినట్లు తెలిపారు.

జీతాలివ్వని కాంట్రాక్టర్‌ను అరెస్టు చేయాలి

కర్నూలు(హాస్పిటల్): సెక్యూరిటీ గార్డులతో పనిచేయించుకుని జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌ను అరెస్టు చేయాలని గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ యూనియన్ అధ్యక్షుడు సి. బీసన్న డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పెండింగ్ జీతాల కోసం సెక్యూరిటీ గార్డులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం రెండో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, నగర అధ్యక్షుడు బి. వెంకటేష్, నాయకులు నరసింహులు, నల్లన్న, రమేష్ పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

కర్నూలు (ఓల్డ్‌సిటీ): వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్ ఖాన్ ఆదివారం నగరంలోని పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక టీజీ మాల్‌లోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్‌తో పాటు కొత్త సంవత్సరం క్రైస్తవులకు గొప్ప పర్వదినాలన్నారు. కుటుంబసభ్యులతో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సరంలో మేలు జరగాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, నాయకులు సి.హెచ్.మద్దయ్య, సలోమి, జాన్, సురేశ్, ఆదిమోహన్‌రెడ్డి, మాలిక్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.


దుస్తులు అందజేస్తున్న హఫీజ్‌ఖాన్

స్వార్థ ప్రజాప్రతినిధులకు గుణపాఠం చెప్పాలి

కల్లూరు (రూరల్): డబ్బు కోసం అడ్డదారులు తొక్కుతున్న ప్రజాప్రతినిధులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సమాయత్తం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి రసూల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన సీపీఐ పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ హంస క్యాలండర్ ఆవిష్కరణ

కర్నూలు(హాస్పిటల్): ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్(హంస) జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బి. రఘుబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారులు జి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎం. మహేంద్రకుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎ. ఈశ్వరయ్య, కోశాధికారి పి. కృష్ణారెడ్డి ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలి

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార కేంద్రబ్యాంకు రైతుల అభ్యున్నతికి మరింత తోడ్పాటు అందించాలని శాసన మండలి సభ్యుడు కేఈ ప్రభాకర్ సూచించారు. ఆదివారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్రబ్యాంకు 2018 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2018లో డీసీసీబీ రైతులకు మరింత చేరువ కావాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామాంజనేయులు, వైస్ చైర్మన్ అహ్మద్‌హుసేన్, డీజీఎం ఉమామహేశ్వరరెడ్డి, మేనేజర్లు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నమ్మకమైన నిర్మాణాలకు పెట్టింది పేరు మల్లారెడ్డి ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్



కట్టడాలు ఎన్ని ఉన్నా తలమాణికం తాజ్‌మహల్. నిర్మాణాలు ఎన్ని ఉన్నా ప్రామాణికం మల్లారెడ్డి ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్. రియల్ ఎస్టేట్ రంగంలో దాదాపు దశాబ్దకాలంగా ప్రజల మన్ననలు పొందుతోంది. మల్లారెడ్డి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రాజీలేని నిర్మాణాలు, నాణ్యతకు మరోపేరైన ప్రముఖ దిగ్గజ కంపెనీల సహకారాలతో కష్టమర్లకు విశిష్ట సేవలందిస్తోంది. ఇతవరకు విజయ వంతంగా పలు ప్రాజెక్ట్‌లైన బాలాజీ విల్లాస్, జగన్నాథ హిల్స్, సిల్వర్ ఓక్, శివసాయి గ్రీన్ హిల్స్, అయ్యప్ప లేఅవుట్ లను విజయవంతంగా పూర్తి చేస్తోంది. కష్టమర్ల నమ్మకమే పెట్టుబడిగా ముందుకు సాగుతోందని మా వెంచర్స్ అందరి ఆదరణ పొందుతున్నాయని మల్లారెడ్డి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ అధినేత మల్లారెడ్డి తెలిపారు. కర్నూలు డోన్ రోడ్డుకు ప్రశాంత వాతావరణంలో వెలసిన మల్లారెడ్డి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి రిచ్‌మండ్ ఎన్‌క్లేవ్స్ అండ్ రిచ్‌మండ్ డూప్లెక్స్ కేవలం 29.00 లక్షలకే డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు సొంతం చేసుకోవచ్చు. నాణ్యతలో రాజీలేని కట్టడాలు, అన్ని రకాల డెవలప్‌మెంట్స్ అందిస్తున్నందువల్ల ఈ వెంచర్‌లు విజయవంతంగా పూర్తి అవుతున్నాయి. కస్టమర్ల కోసం ప్రత్యేకంగా బ్యాంకులతో మాట్లాడి లోన్ సౌకర్యం కూడా అందించడం వల్ల వారికి కొనుగోలు సులభతరం అవుతుంది. ఇతర వివరముల కొరకు 92469 20755, 7893976748 లను సంప్రదించవచ్చును.

నమ్మకానికి సర్వీస్‌కు కేరాఫ్ "హీరో" షరీఫ్ మోటార్స్



కర్నూలులో 1988 సం॥లో మొట్టమొదటి హీరో డీలర్‌గా ప్రవేశించి తమ సేల్స్ సర్వీస్, నైపుణ్యాలతో కూడిన నిజాయితీతో జిల్లా ప్రజల మన్ననలు పొందినది షరీఫ్ మోటార్స్. వీరి ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ అద్భుతం. వీరు వినియోగదారులకు ఇంటికే అందిస్తున్న వాహన పికప్ మరియు డ్రాప్ సమయం ఆదా కావడం, వాహన సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. హీరో కంపెనీచే శిక్షణ పొందిన టెక్నీషియన్లు అనుభవం పొందిన వారు కావడం వలన ప్రతి సర్వీసులో కొత్త వాహనం నడిపే ఫీల్ కలుగుతుంది. వీరి ప్రత్యేక నైట్రోజన్, ఎయిర్ సర్వీస్ వల్ల టైర్లకు లైఫ్ రావడం, మైలేజీ పెరగడం పెరుగుతుంది. జాయిరేట్ సదుపాయం వల్ల రూ. 930/– లకే నాలుగు ఫ్రీ సర్వీసులు, ఆయిల్‌పై 5%, లేబర్ చార్జీలపై 10% తగ్గింపు పొందవచ్చు. వాహన ఇన్సూరెన్స్ సర్వీసుల కొరకు ఎస్ఎమ్ఎస్‌ల ద్వారా రిమైండర్స్ పంపుతారు. కస్టమర్ల లాంజ్ సౌకర్యం వల్ల మీరు ఏదైనా చెస్, క్యారమ్స్ ఆడుకునేలోపు లేదా టివి చూసేలోపు గంటలో ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ద్వారా వాహనం సిద్ధం చేసి ఇస్తారు. గుడ్‌లైఫ్ అనే వరల్డ్ లార్జెస్టడ్ ప్రోగ్రాంలో మెంబర్‌అయితే అద్భుతమైన గిఫ్ట్స్ పొందవచ్చని మేనేజర్ రిజ్వాన్‌ఖాన్ తెలిపారు.

మీ ఇంటికే శోభతెచ్చే విండో బ్లైండ్స్ ఇప్పడు మన శ్రీనివాస ఫ్లోర్‌లో..



దశాబ్దకాలంగా ఫ్లోరింగ్ రంగంలో విశిష్ట కష్టమర్ సేవలందిస్తున్న కర్నూలు శ్రీనివాస ఫ్లోర్స్ విండో ఫ్యాషన్ రంగంలో నూతన విప్లవాన్ని తెస్తోంది. అద్భుతమైన మీ ఇంటిని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు సిద్ధమైంది శ్రీనివాస ఫ్లోర్స్ రాయలసీమలోనే ఎక్కడా లేని విధంగా అద్భుతమైన విండో ఫ్యాషన్స్‌ని అలరిస్తున్నది. లేటెస్ట్ మాడ్రన్ డిజైన్స్ రీజనబుల్ రేట్లకే అందిస్తోంది. అత్యంత అనుభవం కల నిపుణులచే ఈ డిజైన్స్ చేయబడడం వల్ల రిచ్‌లుక్‌తో పాటు మీ ఇల్లు మరింత సౌకర్యవంతంగా, చల్లగా మారుతుంది. వుడెన్ బ్లైండ్స్, హారిజంటల్, వర్టికల్ బ్లైండ్స్, అండ్ రోలర్ బ్లైండ్స్ లభించును. వివరాలకు 93935 77994 సంప్రదించవచ్చని శ్రీనివాసఫ్లోర్స్ అధినేత శ్రీ బి.వి.మల్లికార్జున రావు గారు తెలిపారు.

రాయలసీమలోనే మొట్టమొదటి మోకాళ్ల మార్పిడి చికిత్సాలయం



మొట్ట మొదటి సారిగా 5వ జనరేషన్ కంప్యూటర్ నావిగేషన్ ద్వారా జర్మన్ టెక్నాలజీతో 100 శాతం మోకాళ్ల మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన ఘనత గౌరీ గోపాల్ హాస్పిటల్‌కు దక్కుతుందని కీళ్ల మార్పిడి విభాగ నిపుణుడు డాక్టర్ ఎస్వీ ప్రసాద్ పేర్కొన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలలో ఏ ఆసుపత్రిలో కంప్యూటర్ నావిగేషన్ సర్జరీలు అందుబాటులో లేవన్నారు. ప్రతిరోజు మోకాలిపోటు, మోకాలు గీసుకుపోవడం, దొడ్డికాళ్ళు ఉన్నవారికి పూర్తి మోకాలు మార్పిడి అవసరమని డా॥ ప్రసాద్ తెలిపారు. ప్రతి వ్యక్తికి మందులు కాకుండా బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఆహారపు అలవాట్లలో మార్పులు రావాలని తెలిపారు. ఇప్పటి వరకు 1000కు పైగా మోకాళ్ల మార్పిడి ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు. ఉద్యోగశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు కీళ్ళమార్పిడి శస్త్రచికిత్సచేస్తున్నారు.

హిప్నోథెరపి ద్వారా చదువులో ఫస్ట్ ర్యాంక్ పొందవచ్చు



ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, 90% మార్కులు, చదువుపై ఆసక్తి లేకపోవడం, చదు వుతున్నప్పుడు నిద్ర రావడం, బద్ద కం, పరీక్షల భయం, ఒత్తి డి, ఆందోళన, ఏడవడం, ఇంటిబెంగ, తోటి విద్యార్థులతో భయం, మొహమాటం తల్లితండ్రులతో ఘర్షణ, ఎడతె రిపిలేని ఆలోచనలు, గుండె దడ, ఆకలి, నిద్ర లేకపోవడం, నిద్ర రావడం, నమ్మకం, విశ్వాసం కోల్పోవడం, మొదలగు సమస్యలకు పిపిఇఎల్ అనే పద్ధతి ద్వారా హిప్నోథెరపి చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి మంచి ఫలితాలు పొందవచ్చునని విద్యమైండ్ సెంటర్ అధినేత డా॥ శిరిగిజయారెడ్డి గారు తెలిపారు. వివరాలకు 94402 94831ను సంప్రదించవచ్చును.

రూ. 800/- లకే పట్టుచీర మించిన్ బజార్‌లోని సిఎం సిల్క్స్‌లో



ఒరిజినల్ పట్టు, ఒరిజనల్ జరీ, వెండి జరీ, బంగారు జరీతో తక్కువ ధరలలో అందుబాటు ధరలలో పట్టు చీరలు అందరికి అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిం ది మించిన్ బజార్‌లోని సిఎం సిల్క్స్. దశాబ్దకాలంగా అధిక నాణ్యత కలిగిన హై రేంజ్ పట్టు శారీస్ తక్కువ ధరలకే అందిస్తూ కస్టమర్ల అభిమానం పొందుతూంది. 900 మాస్టర్ డిజైనర్స్‌తో 4500 డిజైన్లతో సొంత మగ్గాలపై వేసిన పట్టుచీరలు రూ. 800 నుండి రూ. 45,000 వరకు లభిస్తున్నాయి. సిఎం సిల్క్స్. చిన్న చిన్న వస్త్ర వ్యాపారుల కొరకు తక్కువ ధరలో పట్టుచీరలు విక్రయించుట కొరకు సీఎం సిల్క్స్ వారు నిర్ణయించారు. మార్కెట్ ధరల కంటే తక్కువ. హోల్‌సేల్ ధరల కంటే చాలా చాలా తక్కువ. హోల్‌సేలర్స్, సెమి హోల్‌సేలర్స్, కమీషన్ ఏజంట్స్ మధ్య దలారులు లేకుండా డైరెక్ట్‌గా మగ్గాల నుండి నేరుగా పొందగలరు. పూర్తి వివరముల కొరకు 99496 32101, 92904 05809 సంప్రదించండి. 100% సిల్క్ మార్కు గుర్తింపు ఉన్న ఏకైక షోరూం సిఎం సిల్క్స్. ప్రొప్రైటర్ బి.హరిక్రిష్ణ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా మా ప్రస్థానానికి కారణం అత్యంత నాణ్యత అతి కనిష్ఠ ధరలలో పట్టు చీరలు అందించడమేనని తెలిపారు. ఉన్నత వర్గాల వారికి కూడా వారి అభిరుచికి తగ్గట్టు పట్టుచీరలు రూపొందించడం మా ప్రత్యేకతని తెలిపారు.

ఏషియన్ పెయింట్స్ అమ్మకాలలో కర్నూలు, అనంతపురం జిల్లాలకు నెం.1 గా నిలిచిన సప్తగిరి ఎంటర్‌ప్రైజెస్



ప్రొప్రైటర్ శ్రీ సుబ్బారెడ్డి గారితో నాలుగు మాటలు : రైతు బిడ్డ బీటెక్ పట్టభద్రులు శ్రీ సుబ్బారెడ్డి గారు వ్యాపారంలో గల విజయ రహస్యం వ్యాపారాన్ని ఎవరైనా అంకిత భావంతో విజయం సాధిస్తారు. సప్తగిరి ఎంటర్‌ప్రైజెస్ ప్రత్యేకతలు : వాల్ పేపర్స్, రాయల్ ప్లే స్పెషల్, ఫినిషెస్, వాల్ ఫ్యాషన్స్ (స్టెన్సిల్) లభించును. కలర్ కన్సల్టెన్సీ సదుపాయం కలదు. మా వద్ద కంపెనీ వారు ఇచ్చే తగ్గింపు అవకాశాలు పొందవచ్చు. కరెక్ట్ క్వాలిటీ, మరియు క్వాంటిటీ రీజనబుల్ ధరలకే మా వద్ద ఇంటి కట్టడాలకు ఉపయోగపడు బిర్ల పుట్ట ''నంది టంక్స్'' ''ప్యారివేర్'' శానిటరీ, ఆశీర్వాద్, ఆస్ట్రల్ పైప్స్ లభించును. వివరాలకు సెల్ : 98669 59997 ను సంప్రదించగలరని తెలుపుతున్నారు.

మీ సొంతింటి కలలకు ప్రతిరూపం నందికొట్కూరు రోడ్‌లోని కెఎంఆర్ విల్లాస్



మీ సొంతింటి కలలకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో నందికొట్కూరు రోడ్డుకు వెలసింది కెఎంఆర్ విల్లాస్. 100% వాస్తుతో నిర్మాణం, బ్లాక్‌టాప్ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్‌లైట్స్, ప్రతి ఇంటికి ప్రత్యేకంగా బోరు వంటి ఆధునిక వసతులతో 3 బెడ్‌రూం డూప్లెక్స్ విల్లాస్ నిర్మాణం జరగబోతుంది. ఇంటికి కావలసిన బ్యాంక్ లోన్ సౌకర్యం కల్పించబడుతుంది. నిర్మాణంలో రాజీపడకుండా 24x7 సెక్యూరిటీ మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్, సిసి కెమెరా ఫెసిలిటి వంటి సౌకర్యాలు అందిస్తున్న ఏకైక వెంచర్ కెఎంఆర్ విల్లాస్. ప్రముఖ విద్యాసంస్థలకు, మరియు రాజధాని రోడ్డుకు ఉండడం వల్ల ఈ వెంచర్‌లో ఇల్లు కొన్నవారికి స్థిరాస్థి పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని కెఎంఆర్ విల్లాస్ ఆర్కిటెక్ట్ షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు.కస్టమర్ల అభిమానంతో బాగా సేల్ అయ్యి కొన్ని మాత్రమే మిగిలినవి. వివరాలకు 95053 69999 లను సంప్రదించగలరని తెలిపారు.

ఫైర్ అండ్ సేఫ్టీకి చిరునామా

విప్రో ఫైర్ అండ్ సేఫ్టీ



దశాబ్దకాలంగా ఫైర్ అండ్ సేఫ్టీలో అగ్రగామిగా నిలచింది విప్రో. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు సేఫ్టీ అత్యంత అవసరమని రామాంజనేయులు తెలిపారు. నిన్న బొంబాయిలో పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అందువల్ల ప్రమాద నివారణా పరికరాలు ఉంచుకోవడం అన్నది ఉత్తమం. కెమికల్ ఫ్యాక్టరీస్, అపార్ట్ మెంట్స్, బిల్డింగ్స్, షాపింగ్ కాంప్లెక్స్, హాస్పిటల్స్ బార్, రెస్టారెంట్, హోటల్స్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్, బ్యాంక్స్, పబ్స్ మొదలగు వాటికి ఫైర్ అండ్ సేఫ్టీకి కావలసిన అన్ని రకముల ISO 9001-2008, ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీల అన్ని ఫైర్ ఎస్టింగ్ విషర్స్ ఫైర్ హైడ్రాంట్, స్ప్రింక్లర్ సిస్టమ్స్, ఎఫ్ఎం 200 సిస్టమ్స్, ఫైర్ అలారమ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్, రోడ్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్, కొత్తదనంతో లభిస్తాయి. అంతేగాకుండా ఫైర్ సేఫ్టీ రంగంలో ఉత్తమ సర్వీసు అందించినం దుకు గాను ఉత్తమ ఫైర్ అండ్ సేఫ్టీగా ఫైర్ అధికారులచే మన్ననలు పొం దింది విప్రో ఫైర్ అండ్ సేఫ్టీ. కర్నూలు, హైదరాబాద్, వైజాగ్, విజయ వాడ, నెల్లూరు, అనంతపురం, బళ్ళారిలలో కూడా తమ సేవలను విస్తరించినట్లు విప్రో ఫైర్ అండ్ సేఫ్టీ అధినేత వి.రామాంజనేయులు తెలిపారు. వివరాలకు 94403 63701, 94931 14080 కు సంప్రదించగలరు.



కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి



పూల బాటలో పాదయాత్ర



...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్లబైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్క్యాడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

మైనర్ ఇరిగేషన్ ఈఈగా రాజశేఖర్

నంద్యాలటౌన్: నంద్యాల మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంజే రాజశేఖర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఈఈ పని చేస్తున్న బాలచంద్రా రెడ్డి ఆదోని తుంగభద్ర ప్రాజెక్టు ఈఈగా బదిలీ అయ్యారు. డోన్‌లో ఎస్‌ఐ సబ్ డివిజన్‌లో డీఈగా పని చేస్తున్న రాజశేఖర్‌బాబు ప్రమోషన్‌పై నంద్యాల మైనర్ ఇరిగేషన్ ఈఈగా వచ్చారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■మహిళలకు శుభవార్త! ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్, కర్నూలు నగరంలో 2 వీలర్ శిక్షణ లేడీ ట్రైనర్ ద్వారా 9 సం॥లు అనుభవం గల మహిళ ద్వారా శిక్షణ ఇవ్వబడును. ఆషా–79972 71644, 79970 88037. [L-700525]

Education

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేవలం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [T-0885375]

ఇంటర్ పాస్/ ఫెయిలైనా డిగ్రీ

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీల దూర విద్య ద్వారా B.Sc, B.A (All), B.Com, DCA, CA, BBM, BCA, B.Com-Gen రెగ్యులర్ & డిస్టెన్స్. హాస్టల్ కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కో–ఎడ్యుకేషన్, కర్నూలు. 93937 28410. [L-603981]

COMPUTER EDUCATION

■ NIZAMMS (ISO Certified) : M.S. Office, DTP, Tally, Photoshop, C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-603978]

■ IT WISDOM (NEW YEAR OFFER UPTO 30% DIS.) M.S.Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .Net, Oracle, AUTOCAD, Tally, DTP, DCA, ADCA, PGDCA etc, KNL - 97041 12524. [L-700534]

D.ED SEATS

■ D.Ed అడ్మిషన్స్ కొరకు 2016–18 అడ్మిషన్‌లు కలవు. D.Ed సీట్లు మేనేజ్ మెంట్ కోటాలో కలవు. కొద్ది సీట్లు మాత్రమే కలవు. 90598 60817, 77029 66308. [L-688042]

DISTANCE EDUCATION

■ NIOS ద్వారా 10th, ఇంటర్ ఒకే సం॥ & డిగ్రీ R.U. ద్వారా అన్ని గ్రూప్స్ పై చదువులకు, ప్రమోషన్స్‌కు ఉపయోగం. పల్లవి ఎడ్యుకేషనల్ అకాడమి. కర్నూలు : సెల్: 99496 64468, 91827 53543. [L-603987]

SPOKEN ENGLISH

■ NIZAMMS. ISO Certified English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-603977]

Real Estate

■మా సొంత వెంచర్లలో ఓపన్ ప్లాట్లు కలవు. టౌన్ లోపల మరియు టౌన్ బయట కూడా ప్లాట్స్ కలవు. Ready to join ఇల్లు కూడా కలదు. సంప్ర: 99599 00719, 91820 98799. [L-603985]

■ఇండ్లు, పొలాలు, ఖాళీ స్థలాలు, కమర్షియల్ స్పేస్, ప్లాట్లు అమ్మదలచిన మరియు కొనదలచిన వారు సంప్ర: కర్నూలు. సెల్: 91103 61586. [L-700528]

PLOT FOR SALE

■1 సెంటు 3,20,000/- మాత్రమే. కర్నూలు సిటి మున్సిపాలిటి పరిధిలో నందికొట్కూరు రోడ్డుకు కమ్మ సంఘం వెనుక చుట్టూ ఇండ్ల మధ్యలో 30x50 సైజు ప్లాట్లు కలవు. 90003 72379 [L-700513]

■1,00,000 లకే 2 సెంట్లు ప్లాటు కోడుమూరు టౌన్‌కు ఆనుకొని Albelosole స్కూలు దగ్గరలో కలవు. మరియు 1,49,000/- లకే 2.75 సెంట్లు గల ప్లాటు ఓర్వకల్లు సోలార్ పార్కు, ఎయిర్‌పోర్టు దగ్గరలో నెలసరి కంతులతో కలవు. పి.సి.పవన్‌కుమార్ – 93462 16647. [L-688041]

■ప్లాట్లు... ప్లాట్లు... ప్లాట్లు.. కొనబడును. అమ్మబడును. కొనిచ్చి అమ్మబడును. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు EMI కలదు. DTCP అప్రూవల్ ప్లాట్లకు మాత్రమే బ్యాంక్ లోన్ కలదు. సెల్: 81796 09214. [L-700514]

■శ్రీసాయి అమృత కాలనీ – 2: ఎయిర్‌పోర్ట్, ఉర్దూ యూనివర్సిటీ, సోలార్ హబ్, జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ మొదలగు వాటితో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ ప్రాంతం నందు హైవే నుండి సోలార్ ప్రాజెక్ట్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు ఆనుకొని 2.75 సెంట్ల ప్లాట్లు కేవలం రూ. 1,70,000/– లలో అమ్మకమునకు కలవు. 99853 43829. [L-700521]

HOUSE FOR SALE

■సిద్దార్థ హోమ్స్ : కర్నూలు, బళ్లారి చౌరస్తాలో హనుమాన్ వేబ్రిడ్జి దగ్గర అన్ని వసతులతో మున్సిపల్ అప్రూవల్ కలిగిన 2BHK ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మక మునకు కలవు. 99853 43829. [L-700523]

■సాయికృప హోమ్స్: కర్నూలు నుండి కోడుమూరు రోడ్డులో రేడియో స్టేషన్ దగ్గర అన్ని వసతులతో, మున్సిపల్ అప్రూవల్ కలిగిన 2BHK ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. 99853 43829. [L-700522]

■అమృత హోమ్స్: కర్నూలు, బి. తాండ్రపాడు నందు శ్రీ చైతన్య స్కూలు వెనకాల అన్ని వసతులతో, అప్రూవల్ కలిగిన 1BHK (13.5 లక్షల నుండి) మరియు 2BHK (19 నుండి 26 లక్షలలో) ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. సంప్ర: 99853 43829. [L-700524]

SHOP FOR SALE

■కర్నూలు NH-7 హైవే సంతోష్‌నగర్‌లో కొత్త ఈద్గా ప్రక్కన (10x20) సైజుగల కొత్త షాపు అమ్మకానికి కలదు. ఆసక్తిగలవారు సంప్ర: 96521 74410. [L-700503]

Services

జ్యోతిష్యం

■ శ్రీ దుర్గా వైష్ణవి జ్యోతిష్య కేంద్రం పండిత్ శ్రీదేవేందర్ రావ్ గారు కేరళ, బెంగాళీ, అఘోరీ, నాగసాధు విద్య నుంచి మీకు ఎలాంటి కఠిన నిగూఢ సమస్యలకు 2 రోజుల్లో పరిష్కార మార్గం చూపగలరు. సెల్: 090084 29340. [L- 688044]

FURNITURE

■ శ్రీ గౌతమ్ మార్కెటింగ్ ఏజెన్సీస్ వారి బంపర్ ఆఫర్ బజాజ్ ఫైనాన్స్ ద్వారా కంతుల ప్రకారం ఫర్నీచర్ ఇవ్వబడును. ముస్లిం మ్యారేజెస్‌కు సెట్స్ లభించును. కాంగ్రెస్ ఆఫీసు ఎదురుగా, కర్నూలు. 94402 92440. [L-700536]

BUSINESS SERVICES

LOANS

■కేవలం రూ. 1/– వడ్డీతో (గవర్నమెంట్ ఎంప్లాయిస్ & బిజినెస్ పీపుల్స్‌కు) లోన్స్ ఇవ్వబడును. (1 లక్ష నుండి 5 లక్షల వరకు) సంప్ర: ప్రేమ్, నంద్యాల, కర్నూలు – 70367 55734. [L- 700535]

GOLD FINANCE

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్టుకూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

BUSINESS OFFER

■మోను క్యాండిల్స్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400–800 వరకు సంపాదించే అవకాశం. అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 90595 81265. [L- 700520]

■రాజా క్యాండిల్స్, క్రిష్ణానగర్, కర్నూలు. మీ ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 300–700 వరకు సంపాదించే అవకాశం. అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 81427 28331. [L-688650]

MARRIAGE SERVICES

■ఉచిత వివాహ సంబంధాలు. అన్ని కులాల సాఫ్ట్‌వేర్, గవర్నమెంట్ ఎంప్లాయిస్ వారికి మొదటి / 2వ వివాహాలు వయస్సుతో సంబంధం లేకుండా చూడబడును. R&B ఎదురుగా, సి. క్యాంపు. కర్నూలు. సెల్: 85007 40100, 81850 66448 [L-700518]

SEPTIC TANK

■సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును & మినీ లారీలు బాడుగకు ఇవ్వబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ & మినీ లారీ ట్రాన్స్‌పోర్ట్, బంగారుపేట, R.S.రోడ్, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-603980]

Wanted

■కర్నూలు జిల్లా, డోన్ KVS హాస్పిటల్ నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ MBBS (Male-2, Female-2) ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. సంప్ర: డాక్టర్ శ్రీధర్. 95331 19937 [L-603984]

■Wanted Lady Teachers to Teach Pre-Primary, Primary & Upper Primary Classes. Qly: Degree. Brilliant E.M.School, Kappal Nagar, Kurnool. 95026 51772. [L-603991]

■Wanted Trained Teachers, Post Graduate and Technical Graduates to Teach English and Primary Classes in Kurnool. 80745 09762, 80744 97813. [L-700526]

■Wanted Marketing Executives Qly : Any Degree with Minimum Expreience for medical Equipments in Kurnool, Kadapa, Chittor & Anantapur. Good Salary Package, Incentives, TA, DA. Interested Candidates send your CVS to the mail : jkmedicalsystems@gmail.com [L-603982]

■జిల్లాలోని Ltd కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

■ స్పాట్ జాయినింగ్ ! మీ జిల్లాలోని ప్రముఖ LTD కం.లో సూ॥వైజర్స్, టీమ్‌లీడర్స్, హెల్పర్స్ కావలెను.జీ:12,500/- –18,500/-+OT, రూం+మీల్స్‌ఫ్రీ. Qly:8th+ఆపైన. సంప్ర :J.K. ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ 142/బి, మైత్రిన గర్, మియాపూర్.8374639850, 9533412563. [H-695916]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. కోవెలకుంట్ల మండలం కంపమల్ల మెట్ట సమీపంలో మినీ లారీ ఢీకొనడంతో ఓ యువకుడు, కర్నూలు మండలం ఈ తాండ్రపాడు సమీపంలో నిలిపి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని మరొక వ్యక్తి మృతి చెందాడు.

కోవెలకుంట్ల:

కోవెలకుంట్ల– ఆళ్లగడ్డ ఆర్‌అండ్‌బీ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ మంజునాథ్ సమాచారం మేరకు.. సంజామల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన షేక్ సత్తార్(30)కు రుద్రవరం మండలం ఆలమూరుకు చెందిన మహబూబ్‌బీతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రేష్మా, మహమ్మద్ ఇస్మాయిల్ సంతానం. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లడంతో సత్తార్ భార్యను చూసేందుకు బైక్‌పై ఆలమూరుకు బయలుదేరాడు. కంపమల్ల మెట్ట సమీపంలో ఎదురుగా వస్తున్న మినీలారీ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబ పెద్దదిక్కు మృతి చెందడంతో భార్య, పిల్లలు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.



షేక్ సత్తార్(ఫైల్)

ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని..

కర్నూలు సీక్యాంప్: కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. తాలుకా ఎస్‌ఐ గిరిబాబు కథనం ప్రకారం.. గొందిపర్లకు చెందిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సెల్ మాజీ సభ్యుడు జగన్‌మోహన్(38) ఆల్కాలీస్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. శనివారం రాత్రి కర్నూలు నుంచి స్వగ్రామానికి ఏపీ21టీడబ్లూ 2854 నంబరు గల హోండా యాక్టివాపై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈక్రమంలో ఈ.తాండ్రపాడు దాటిన తర్వాత గొందిపర్ల వైపు వెళ్లే మలుపు వద్ద నిలిపి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ఢీకొన్నాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, గొందిపర్ల ఎంపీటీసీ సభ్యుడు ఎంజీ నాగరాజు క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఉషారాణితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. తన భర్త మృతిపై అనుమానాలున్నట్లు ఉషారాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది.



జగన్‌మోహన్ (ఫైల్)

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంటలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి..సున్నిపెంటలో నివాసముంటున్న కోసూరి శివ(30) స్థానిక బస్టాండ్‌లో హమాలీగా పని చేసేవాడు. ఆదివారం ఉదయం శివ ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండడంతో గమనించిన కుటుంబ సభ్యులు ప్రాజెక్టులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తన కుమారుడి మృతికి తన కోడలు ఈశ్వరమ్మే కారణమని మృతుడి తల్లి జయలక్ష్మి ఆరోపించారు. మృతుడి ఒంటిపై గాయాలుండడంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఓబులేసు తెలిపారు.



మృతి చెందిన కోసూరి శివ

విద్యార్థిని అదృశ్యం

గూడూరు: పట్టణంలోని ఓ ప్రయివేట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని అదృశ్యమైంది. ఎస్‌ఐ పవన్‌కుమార్ వివరాల మేరకు..కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన ఉప్పరి రామచంద్రుడు, సుజాతమ్మ దంపతుల కుమార్తె ఉమా మహేశ్వరి (19) పట్టణంలోని ఓ ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో బీజెడ్‌సీ రెండో సంవత్సరం చదువుతోంది. రోజూ మాదిరిగానే శనివారం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. సాయంత్రమైనా తిరిగిరాకపోవడంతో తల్లిదండ్రులు తెలిసిన చోటల్లా వెతికారు. అయినా ఆచూకీ లభించలేదు. దీంతో వారు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.



ఉమా మహేశ్వరి(ఫైల్)

చిరుతల సంచారం..

- పొలాలకు వెళ్లేందుకు జంకుతున్న రైతులు



చిరుతలు కనిపించిన ప్రాంతం వద్ద వెదుకుతున్న దౌల్తాపురం గ్రామస్తులు

చిప్పగిరి: మండలంలోని దౌల్తాపురం, నంచర్ల, నేమకల్, మొలగవల్లి పరిసర ప్రాంతాల్లో ఐదు రోజులుగా చిరుతల సంచారం అధికమైనట్లు రైతులు, రైల్వే గ్యాంగ్‌మెన్లు ఆందోళన చెందుతున్నారు. పొలాలకు వద్దకు వెళ్లాలంటే భయంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. తాజాగా శనివారం రాత్రి దౌల్తాపురం సమీపంలోని హంద్రీనీవా కాలువ, రైల్వే బ్రిడ్జి మధ్య మూడు చిరుతలు కనిపించినట్లు గ్రామానికి చెందిన వీఆర్వో వన్నూరు తెలిపారు. విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా హంద్రీనీవా కాలువ సమీపంలో చిరుతలు కనిపించాయని, భయంతో అక్కడి నుంచి పారిపోయినట్లు వీఆర్వో తెలిపారు. ఆదివారం ఉదయం గ్రామస్తులంతా హంద్రీనీవా కాలువ సమీపంలో గాలించినా చిరుతల ఆచూకీ లభించలేదు. అటవీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 15 జంటలు రాజీ

కర్నూలు: స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం డీఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో కుటుంబ కలహాలతో పోలీసులను ఆశ్రయించిన దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 23 జంటలు హాజరుకాగా కౌన్సెలింగ్ అనంతరం 15 జంటలు కలిసి కాపురం చేసేందుకు అంగీకరించాయి. మరో 5 జంటలను వచ్చే కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిందిగా సూచించి పంపారు. అలాగే మరో 3 జంటలకు సమస్యను కోర్టులో తేల్చుకోవాల్సిందిగా సూచించి పంపారు. కౌన్సెలింగ్ సభ్యులు పాపాయిగుప్తా, ఇందుమతి, ఎస్‌ఐలు చిన్న పీరయ్య, చంద్ర, మహ్మద్‌మియా పాల్గొన్నారు.

భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

- భర్త పరిస్థితి విషమం





ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పూర్ణిమ, వీరేషప్ప

ఆదోని టౌన్: కుటుంబ కలహాలతో భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన శనివారం రాత్రి 10 గంటల సమయంలో కర్నూలు జిల్లా కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎరిగేరి గ్రామానికి చెందిన వీరేషప్ప, పూర్ణిమ దంపతులకు ముగ్గురు కుమారులు సంతానం. భార్యాభర్తల మధ్య కొన్నాళ్లుగా విభేదాలు పొడచూపాయి. శనివారం రాత్రి వీరేషప్ప భార్యను భోజనం చేయాలని సూచించాడు. అందుకు ఆమె నిరాకరించింది. దీంతో ఇరువురి మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. జీవితంపై విరక్తి చెందిన వీరేషప్ప.. ఇంట్లో ఉన్న డీజిల్‌ను ఒంటిపై పోసుకున్నాడు. ''నేను చస్తేగాని మనశ్శాంతి ఉండదా'' అంటూ భార్యను కోపంతో హెచ్చరించాడు. ''నేనేమి పాపం చేశాను.. నీకన్నా ముందుగా నేనే చస్తాను'' అని ఆమె చీరకు నిప్పంటించుకుంది. దీంతో భార్య ఇంట్లోనుంచి బయటకు నెట్టివేయడంతో ఆమె మంటలనుంచి బయటపడింది. అయితే ఒంటిపై డీజిల్ పోసుకోవడంతో వీరేషప్ప మంటల్లో చిక్కుకున్నాడు. ఇరుగుపొరుగు వారు వచ్చి.. నీరు పోసి మంటలను ఆర్పారు. పూర్ణిమ స్వల్పంగా గాయపడగా.. తీవ్ర గాయపడిన వీరేషప్పను ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి రెఫర్ చేశారు. ఘటన పూర్వాపరాలను విచారిస్తున్నామని కౌతాళం పోలీసులు తెలిపారు.

భార్యపై దాడి చేయిబోయిన భర్త..

- రాయి తగిలి వృద్ధురాలి మృతి

నందికొట్కూరు: భార్యభర్తల మధ్య జరిగిన ఘర్షణ ఓ వృద్ధురాలి మృతికి కారణమైంది. ఎస్‌ఐ లక్ష్మినారాయణ వివరాల మేరకు..పట్టణంలోని మారుతీనగర్‌లో నివాసముంటున్న బాలకృష్ణ, లక్ష్మిదేవి దంపతుల మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. కోపోద్రిక్తుడైన బాలకృష్ణ భార్యపై రాయి విసిరాడు. అయితే ఆమె పక్కకు తప్పకోవడంతో రాయి ఆమె అవ్వ జంగమ్మ(65) తలకు తగలడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మౌజన్ హంతకులను శిక్షించాలి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): రాజమండ్రి నూరానీ మసీదు మౌజన్ ఫారుక్‌సాహబ్‌ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షంచాలని వక్తలు డిమాండ్ చేశారు. ఎస్‌డీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పాతబస్తీలోని ఉర్దూఘర్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. షాషా మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్‌సలాం అధ్యక్షత వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్‌ఖాన్, ఎస్‌డీపీఐ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లాఖాన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర చైర్మన్ అహ్మద్‌అలీఖాన్, జమాతే ఉల్మా హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్‌మాజిద్, ప్యాడ్స్ జాతీయ కార్యదర్శి శ్రీనివాసరావు, జేఐహెచ్ నగర అధ్యక్షుడు ఎస్.ఎ.అమీర్, రిటైర్డు తహసీల్దార్లు సయ్యద్ రోషన్‌అలీ, సి.బి.అజయ్‌కుమార్, సమాచార హక్కుచట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జయన్న, బీసీ సంఘం రాష్ట్రనేత శేషఫణి యాదవ్, పీఎఫ్ఐ కర్నూలు ఇన్‌చార్జి జహంగీర్‌పాషా, రాష్ట్ర ఆర్టీసీ కార్మిక సంఘం మాజీ కార్యదర్శి ఎన్.ఎ.ఖాన్ హాజరయ్యారు. మౌజన్ కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని వక్తలు డిమాండ్ చేశారు. మౌజన్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఉదయం ఉమర్‌అరబిక్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు.



ఉర్దూఘర్‌లో నిర్వహిస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశం

సీఐ సస్పెన్షన్‌పై విచారణ

ఆదోని టౌన్: స్థానిక టూ టౌన్ సీఐ శివశంకర్ సస్పెన్షన్ విషయమై ఆదివారం అడిషనల్ ఎస్పీ షేక్షావలి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ఆదోని డీఎస్పీ బంగ్లాలో డీఎస్పీ అంకినీడు ప్రసాద్‌తో సీఐపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో విచారించి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించనున్నట్లు ఏఎస్పీ తెలిపారు.



డీఎస్పీతో మాట్లాడుతున్న ఏఎస్పీ షేక్షావలి

తూనికల శాఖ మెరుపు దాడులు

- 13 కేసుల నమోదు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లావ్యాప్తంగా మెరుపుదాడులు నిర్వహించారు. జిల్లా ఇన్‌స్పెక్టర్ ఎం.జిలానీబాషా తన సిబ్బందితో కర్నూలు నగరంలోని బెంగుళూరు అయ్యంగార్, దుర్గా, మయూర, బృందావన్ బేకరీలను తనిఖీ చేశారు. రెండు కేజీల కేక్ 200 మొదలు 300 గ్రాముల తక్కువగా ఉండడంతో కేసులు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ జె.మహమ్మద్, సిబ్బంది ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లోని బేకరీల్లో దాడులు నిర్వహించి తక్కువ తూకం వేస్తున్న 9 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.

మిఠాయి అంగళ్లపై..: కర్నూలులోని కొత్త బస్టాండు ఎదురుగా ఉన్న జి.పుల్లారెడ్డి, కృష్ణా మిఠాయి అంగళ్లను జిల్లా ఇన్‌స్పెక్టర్ జిలానీబాషా తనిఖీ చేశారు. ప్యాకింగ్‌లో ఉన్న మిఠాయిపై నికర బరువు, ఎంఆర్‌పీ, తయారీ తేదీ వంటి వివరాలు లేకపోవడంతో రెండు కేసులు నమోదు చేశారు. ఆయన వెంట సహాయ సిబ్బంది నాగరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజలపై భారం మోపడమే ప్రభుత్వాల లక్ష్యం

- సీపీఎం నగర కమిటీ మహాసభల్లో టి.షడ్రక్, ఓబులు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): సంస్కరణల పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు ప్రజలపై భారం మోపడమే లక్ష్యంగా పెట్టుకున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.షడ్రక్, రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ జి.ఓబులు విమర్శించారు. ఆదివారం కార్మిక, కర్షక భవన్‌లో సీపీఎం నగర కమిటీ మహాసభలు జరిగాయి. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అవినీతిని అరికడతామని, నల్లధనాన్ని బయటకు తీస్తామని, ఉగ్రవాదులకు ధనం చేరకుండా చర్యలు తీసుకుంటామని చెప్పి కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసిందన్నారు. దీనివల్ల లక్ష్యం నెరవేరకపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడ్డారని వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఇక్కడి నీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మూడేళ్లలో జిల్లాలో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదన్నారు. జిల్లా నాయకులు ప్రభాకరరెడ్డి, రామాంజనేయులు, రామకృష్ణ, పి.నిర్మల, నగర నాయకులు గౌస్ దేశాయ్, రాములు, అంజిబాబు, సాయిబాబా, రాజశేఖర్ పాల్గొన్నారు.

మౌజన్ హత్య దారుణం

• జమాతే ఇస్లామీ హింద్ నగర అధ్యక్షుడు ఎస్.ఎ.అమీర్

కర్నూలు (ఓల్డ్‌సిటీ):

ముస్లింలను భయభ్రాంతులకు గురిచేయడానికే రాజమహేంద్రవరం మసీదు మౌజన్ మహమ్మద్ ఫారుక్‌ను హత్య చేశారని జమాతే ఇస్లామీ హింద్ నగర అధ్యక్షుడు ఎస్.ఎ.అమీర్ పేర్కొన్నారు. దారుణమైన ఈ సంఘటనను కుల, మతాలకు అతీతంగా మానవతా వాదులంతా ఖండించాలని కోరారు. ఆదివారం స్థానిక ఖాయూమ్‌ఖాన్ మసీదులోని జేఐహెచ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదమ్ముల్లా ఉన్న హిందూ ముస్లింల మధ్య ద్వేషం కలిగించేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నాయన్నారు. కారకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జమాత్ సభ్యులు మహమ్మద్ యాకుబ్, యూసుఫ్, ఫయాజ్‌అహ్మద్, బషీర్ అహ్మద్, జాకిర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఐహెచ్ నగర అధ్యక్షుడు అమీర్

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(అర్బన్): జిల్లా తొగటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కల్లూరులోని చౌడేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం నిర్వహించిన ఈఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు పొలిశెట్టి నాగలక్ష్మయ్య, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాణ్యం సర్వేశ్వరయ్య, వంకం వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు అక్కెం నరహరిదాసు, కోశాధికారి సి. మద్దయ్య, ఉపాధ్యక్షుడు ఇట్టె క్రిష్ణయ్య, ఉప ప్రధాన కార్యదర్శి అక్కెం విశ్వనాథం, ఉప కోశాధికారి అక్కెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టురోగులకు బియ్యం, దుప్పట్ల పంపిణీ

కల్లూరు (రూరల్): సాయి ఎడ్యుకేషనల్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ (సెరుడ్స్) స్వచ్ఛంద సేవా సంస్థ, సేవ్ ది చైల్డ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం లెప్రసీ కాలనీలోని కుష్టువ్యాధి గ్రస్తులకు బియ్యం, బిస్కెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సొసైటీ అధ్యక్షుడు గోర్ల మల్లికార్జున మాట్లాడుతూ 2018 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనే సంకల్పంతో ఈ సహాయం చేశామన్నారు.

విద్యార్థులు కొత్త లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): నూతన సంవత్సరంలో విద్యార్థులు కొత్త లక్ష్యాలు నిర్ధేశించుకోవాలని తమ మార్కుల సాధన కోసం ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నన్నూరు సమీపంలోని నారాయణ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరైంది. నారాయణ కళాశాలల డీన్ లింగేశ్వరరెడ్డితో కలిసి కేకును కట్ చేశారు. అనంతరం వివిధ పరీక్షలు ఉత్తమ మార్కులు సంపాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీచేశారు.

న్యూ జోష్


పూలబొకేలు కొనుగోలు చేస్తున్న దృశ్యం


కర్నూలు నగరంలో కేకుల విక్రయం

- కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- అర్ధరాత్రి 12 గంటలు కాగానే యువత కేరింత
- కలెక్టర్ బంగ్లాలో న్యూఇయర్ సంబరం
- భారీగా కేకుల విక్రయాలు
- రూ.40 కోట్లకు చేరిన మద్యం అమ్మకాలు
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల చర్యలు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): కొత్త ఆశలు, ఆలోచనలతో వచ్చిన నూతన సంవత్సరం 2018కి జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం నుంచే జిల్లాలో నూతన సందడి మొదలైంది. సాంస్కృతిక కార్యక్రమాలతో అర్ధరాత్రి వరకు సంబరాలు చేసుకున్నారు. రాత్రి 12 గంటలు కాగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. కర్నూలు, ఆదోని, నంద్యాల, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ సత్యరాయణ కర్నూలు నగరంలోని తన బంగ్లాలో భారీ కేకు కట్ చేశారు. అనంతరం అధికారులు భారీ విందు స్వీకరించారు. పలు వీధుల్లో మహిళలు కేకు కట్ చేసి నూతన వేడుకల్లో పాల్గొన్నారు. మరో వైపు రాత్రి నుంచే యువత కేరింతలు కొట్టింది. పెద్ద ఎత్తున స్నేహితులతో కలసి పార్టీలు చేసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓతో మద్యం అమ్మకాలకు రెక్కలొచ్చాయి. ఒక్క కర్నూలులో రూ.20 కోట్ల వరకు విక్రయాలు జరగగా..జిల్లా వ్యాప్తంగా రూ.40 కోట్లకు చేరినట్లు ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలిచ్చాయి. చిన్న చిన్న ఘటనలు మినహా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. న్యూఇయర్ సందర్భంగా కేకులు భారీగా అమ్ముడుపోయాయి. కర్నూలులో కేజీ కేకు కొంటే బిర్యానీ, కూల్ డ్రింకులు తదితర ఆఫర్లను ప్రకటించి నాణ్యత లేని కేకులను ప్రజలకు అంటగట్టినట్లు తెలుస్తోంది.

10 కళాశాలల్లో అన్నదానం

- 1500 మందితో అమ్మానాన్నల నిలయం
- 2,700 గోవులతో శాంతి గోశాల
- శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ
- ట్రస్ట్ వ్యవస్థాపకులు హిమాలయ గురూజీ


మాట్లాడుతున్న హిమాలయ గురూజీ

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు జిల్లాలో 8, గద్వాల జిల్లాలో 2 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కలిపి మొత్తం 5,116 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు శాంతి ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకులు హిమాలయ గురూజీ చెప్పారు. ఆదివారం స్థానిక ఎ.క్యాంపులోని హెల్త్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో రోజూ నిత్యాన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. తిరుపతి పట్టణంలోని ఈఎస్‌ఐ హాస్పిటల్‌లో రోజూ 350 మందికి భోజనాలు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గాయత్రి గోసేవ సమితి శాంతి ఆశ్రమం ట్రస్ట్ సంయుక్తంగా 560 గోవుల సంరక్షణ చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన అమ్మానాన్నల నిలయం పేరుతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 1500 మందికి ఆశ్రమం కల్పిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో శాంతి గోశాల ప్రారంభించి, అందులో 2,700 గోవులకు రక్షణ కల్పించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వైద్య, విద్య అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భ్రూణహత్యల నివారణకు ప్రభుత్వ ఆసుపత్రులు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలలో ఊయలను ఏర్పాటు చేస్తామని, పిల్లలను పెంచుకోలేని వారు శిశువులను అందులో ఉంచితే ఆశ్రమం తరపున మేమే పెంచుతామన్నారు. ఈ సేవా కార్యక్రమాలన్నీ దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి వెంకటరామయ్య, ఏపీఎస్‌పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, పోస్టల్ సూపరింటెండెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి


మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో పనులను పరిశీలిస్తున్న ఎండీ

కర్నూలు(టౌన్): నగర పాలక పరిధిలో అమృత్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్బన్, గ్రీనరీ, బ్యూటీఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాలలో చేపడుతున్న పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే వాణిజ్య నగర్, రాజీవ్ గాంధీ పార్కు, వీనస్‌కాలనీ, నాగిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో మున్సిపల్ పార్కులు, గాయత్రి ఎస్టేట్ ఎదురుగా మోక్షం గుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పనులను పరిశీలించారు. స్మార్ట్ సిటీగా ఎంపికైన కర్నూలు నగరాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ డాక్టర్ సీబీ హరినాథరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణమూర్తి పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

ఇన్‌చార్జ్ మంత్రి కాలవ శ్రీనివాసులు

కర్నూలు(అగ్రికల్చర్): జనవరి 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి–మాఊరు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాలవ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేసేందుకు నియోజక వర్గానికి 2000 పింఛన్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామ సభల్లో గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు రాబోయే రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. అనంతరం జన్మభూమి కార్యక్రమానికి సంబంధించిన సీడీలను విడుదల చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, కర్నూలు,కోడుమూరు, శ్రీశైలం ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, మణిగాంధీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, డీఆర్ఓ శశిదేవి, సీపీఓ ఆనంద్‌నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

- యునానిలో ముగిసిన అలుమ్ని–2017


అభివాదం తెలుపుతున్న పూర్వ విద్యార్థులు, సిబ్బంది

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలు నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ మెడికల్ కళాశాల (యునాని)లో అలుమ్ని – 2017 (పూర్వ విద్యార్థుల సమ్మేళనం) ఘనంగా జరిగింది. ఆదివారం ఆత్మీయ పలకరింపులతో ఈ కార్యక్రమం ముగిసింది. కళాశాలలో 1954 నుంచి ఇప్పటివరకు విద్యనభ్యసించిన వారంతా ఆదివారం కలుసుకున్నారు. సెల్ఫీలు, వ్యక్తిగత, గ్రూప్ ఫొటోలు తీసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహెబూబ్ బాషా మాట్లాడుతూ కర్నూలు యునాని కళాశాలకు దేశవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్యులు హయాత్, ఫసీర్‌అహ్మద్, సర్ఫరాజ్ నవాజ్, ఎం.షబానా ఆజ్మీ, ఎస్‌ఏఎస్ ఖాద్రి, అబ్దుల్ మతీన్, సయీద్ హసన్, ఎస్.ఇక్బాల్ హుసేన్, దిలావర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.77లక్షల ఆస్తి పన్ను వసూలు

కర్నూలు(టౌన్): నగర పాలక సంస్థ పరిధిలో శని, ఆదివారాల్లో రూ.77లక్షలు పన్ను వసూలు చేసినట్లు నగర పాలక రెవెన్యూ అధికారులు తెలిపారు. వడ్డీ లేకుండా రెండవ విడత ఆస్తి పన్ను చెల్లించేందుకు ఆదివారం ఆఖరు గడువు కావడంతో చాలా మంది పన్నులు కట్టారన్నారు. జనవరి 1 నుంచి వడ్డీతో కలిపి చెల్లించాలన్నారు.

పూసల కులస్తులకు త్వరలో రుణాలు

కర్నూలు(అర్బన్): జిల్లాలోని పూసల కులస్తులకు త్వరలోనే బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందనున్నట్లు జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు నాయిని భాస్కర్ తెలిపారు. పూసల కులానికి చెందిన వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పూసల ఫెడరేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లి ఫెడరేషన్ చైర్మన్ కావేటి సామ్రాజ్యంను కలిసి రుణాల గురించి చర్చించినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పూసల ఫెడరేషన్‌కు బడ్జెట్ పెంపు, తదితర అంశాల గురించి చర్చించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అపాయింట్‌మెంట్ కోరినట్లు తెలిపారు.

నూతన వేడుకలకు విద్యుత్ ఉద్యోగ సంఘాలు దూరం

కర్నూలు(రాజ్‌విహార్): ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు విద్యుత్ ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. ఆదివారం ఆ సంఘాల నాయకులు స్థానిక విద్యుత్ భవన్ అతిథి గృహంలో సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించారు. ఆంగ్లేయుల కొత్త సంవత్సరానికి దూరంగా ఉండే క్రమంలో సోమవారం ఏ అధికారులను, తోటి ఉద్యోగులతో శుభాకాంక్షలు తెలుపుకోబోమని తెలుగు సంవత్సరాది ఉగాది రోజున శుభాకాంక్షలు తెలుపుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో విద్యుత్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ బహుజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రామరాజు, నాగేశ్వలు, దాంబ్లనాయక్, సురేష్, జావేద్, సల్మాన్‌రాజు పాల్గొన్నారు.

నగరంలో భారీ పోలీసు బందోబస్తు

కర్నూలు: నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. నగరంలోని ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 500 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ల సిబ్బందితో పాటు సీసీఎస్, డీసీఆర్‌బీ, ఏఆర్, స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తు విధులు కేటాయించారు. నగర సరిహద్దులోని రెండు జాతీయ రహదారులతో పాటు రింగ్‌రోడ్డులో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 5గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు వాహన తనిఖీలు చేపట్టారు. డీఎస్పీలు ఖాదర్‌బాషా, సి.ఎం.గంగయ్య పర్యవేక్షణలో 14 మంది సీఐలు, 26 మంది ఎస్‌ఐలు, 16 ఏఎస్‌ఐలు, 34 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 4 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు నియమించారు. రాజ్‌విహార్ సెంటర్‌తో పాటు సీ క్యాంప్, నంద్యాల చెక్‌పోస్టు, బస్టాండ్, బళ్లారి చౌరస్తా ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేసి మద్యం బాబులను కట్టడి చేశారు. లాడ్జీలు, రైల్వే స్టేషన్, బస్టాండు రద్దీ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. సైలెన్సర్లు తొలగించి నడిపిన బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

ఏపీఎస్‌పీ కమాండెంట్‌కు ఘన వీడ్కోలు


సామ్యేల్ జాన్ దంపతులను సన్మానిస్తున్న రెండవ పటాలం సిబ్బంది

కర్నూలు: ఏపీఎస్‌పీ కర్నూలు రెండో పటాలం కమాండెంట్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన సామ్యేల్ జాన్‌ను ఆదివారం సహోద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆదివారం సాయంత్రం బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. 36 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి నిజాయితీగా అధికారుల మన్ననలు పొంది ఎన్నో ఆవార్డులు, రివార్డులు అందుకున్నారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సామ్యేల్ జాన్ మాట్లాడుతూ క్రమ శిక్షణతో పని చేస్తే విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎదుర్కోవచ్చన్నారు. బెటాలియన్ అదనపు కమాండెంట్ అల్లాబకాష్, అసిస్టెంట్ కమాండెంట్లు శశికాంత్, ఎస్ఎం.బాషా, డీఎస్పీ సుప్రజ, పటాలం సిబ్బంది పాల్గొని ఆయనకు వీడ్కోలు చెప్పారు.

ఏకీకృత ఉత్తర్వులు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

నంద్యాలవిద్య: ఏకీకృత ఉత్తర్వుల అమలు చేయాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యారంగ సమస్యలపై ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న ఏకీకృత సర్వీస్ విధానం అమలుకు నోచుకోలేదన్నారు. హైకోర్టులో ఉత్తర్వులపై స్టేతస్కో ఉందని జనవరి30 విచారణకు రావచ్చన్నారు. అలాగే 302 జీఓ ప్రకారం అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌లను 40 శాతం కళాశాలల్లో అధ్యాపకులుగా భర్తీ చేసేలా జీఓ223ని సవరణ చేయాలని కోరారు.

ఎస్టీయూ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ..

ఎస్టీయూ డైరీ, క్యాలండర్, జీఓ పుస్తకాన్ని కత్తి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధానకార్యదర్శి నాగేంద్ర కుమార్, డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల సిబ్బందికి త్వరలో హెల్త్ కార్డులు



మాట్లాడుతున్న హరిశ్చంద్రప్రసాద్

నంద్యాలఅర్బన్: ఎయిడెడ్ జూనియర్ కళాశాలల సిబ్బందికి త్వరలో హెల్త్‌కార్డులు అందజేస్తామని ఎయిడెడ్ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక శోభా ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్త్‌కార్డుల మంజూరుకు సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే కారుణ్య నియామకాలు త్వరలో జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో లెక్చరర్లు బాలచంద్రుడు, కొండారెడ్డి పాల్గొన్నారు.

కేసీ కెనాల్‌కు 350 క్యూసెక్కుల నీరు విడుదల

పాములపాడు: శ్రీశైలం వెనుక జలాల నుంచి మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా కేసీ కెనాల్‌కు 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని ఏఈ నరేష్ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నీటి విడుదల కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా మండలంలోని శాంతినిలయం వద్ద 120 కిలో మీటరు కేసీ కెనాల్ నుంచి తూడిచెర్ల సబ్‌చానల్‌కు 160 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నామని చెప్పారు.

- తాత్కాలిక పనులతో ప్రారంభించిన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం
- నేటికీ ఏర్పాటు కాని నాలుగో పంపు
- కేసీ రైతులకు తప్పని సాగునీటి కష్టాలు
- చేతికొచ్చిన పంటలు ఎండుతున్న వైనం
- ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు



ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి విడుదల అవుతున్న నీరు

ముచ్చువర్రీ!

కర్నూలు సిటీ:

అరకొర పనులతో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్‌కు నీరు విడుదల చేయకపోవడంతో కాలువ పరిధిలోని రైతుకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. నాలుగు పంపులతో చేపట్టిన పథకం నేటికీ నాలుగో పంపు ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలుపుతోంది. ఉన్న మోటార్లతో నీటిని లిఫ్ట్ చేయకపోవడంతో కేసీ సాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కేసీ కాలువకు తుంగభద్ర జలాలు అందించలేని పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయంగా సాగునీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి అందించడం కోసం ఏర్పాటు చేసిందే ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం. దివంగత సీఎం డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకానికి 2008లో శంకుస్థాపన చేశారు. సుమారు తొమ్మిదేళ్ల పాటు కొనసాగిన పనులు పూర్తి కాక పోయినా ఈ ఏడాది జనవరి 2న సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సెప్టెంబరు మూడో పంపును కూడా ప్రారంభించారు. శ్రీశైలంలో నీరున్నా కేసీకెనాల్‌కు నీరు వదలేదు. దీంతో కేసీ ఆయకట్టుదారులు ఆందోళన చేపట్టనున్నారనే సమాచారంతో ముచ్చుమర్రి నుంచి రెండు పంపుల ద్వారా 500 క్యూసెక్కులు, మల్యాల నుంచి 350 క్యూసెక్కుల నీటిని ఆదివారం కేసీకి విడుదల చేశారు. 0నుంచి 35 కి.మీ వరకు ఉన్న ఆయకట్టుకు రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున రెండు రోజుల పాటు ఇవ్వనున్నారు.

తుంగభద్ర కోటాపై స్పందించని ప్రభుత్వం

కేసీ కాలువకు టీబీ డ్యాం నిల్వ నీటి నుంచి 10 టీఎంసీలు కోటా ఉంది. ఈ ఏడాది కోటాలో భాగంగా 5.37 టీఎంసీల నీరు ఇవ్వాల్సి ఉంది. తుంగభద్ర నది ద్వారా నీటిని ఇవ్వాలని జలవనరుల శాఖ ఇంజినీర్లు మూడు సార్లు ఇండెంట్ పెట్టినా ప్రభుత్వం స్పందించడం లేదు. కేసీ కాలువకు ముచ్చుమర్రి నుంచి ఇచ్చినా 0నుంచి 30 కి.మీ వరకు ఉన్న ఆయకట్టుకు డ్యాం నుంచి నీరు వస్తేనే నీటి కష్టాలు తీరుతాయి. లేకపోతే రైతులు పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది.

మోటార్ల ఏర్పాటుపై మౌనం వీడని టీడీపీ నేతలు

ఈ స్కీమ్‌కు ఏర్పాటు చేసిన నాలుగు మోటార్లు ఒక్కోటి 250 క్యూసెక్కుల చొప్పున నీటిని కేసీ కాలువకు లిఫ్ట్ చేయవచ్చు. అయితే ఈ ఏడాది జనవరి 2న కేవలం రెండు మోటార్లతోనే ప్రారంభించారు. సెప్టెంబరులో మూడో పంపు ప్రారంభించినా కొద్ది రోజులకే ఈ పంపును పురుషోత్తపట్నం స్కీమ్ ట్రయల్ రన్‌కు తరలించారు. అయితే నేటికీ ఆ పంపు ముచ్చుమర్రికి చేరలేదు. నాలుగో మోటార్ పనులు ఇంతవరకు పూర్తి కాలేదు. పురుషోత్తపట్నంకు తరలించిన మోటార్‌ను తెప్పిస్తామని హామీనిచ్చిన టీడీపీ నేతలు నేటివరకు తెప్పించలేదు. సరికదా నాలుగో పంపు ఏర్పాటుపై సీఎం, మంత్రితో చర్చించలేక మౌనం వహిస్తున్నారు. అయితే కాలువకు నీరు నిలిచిపోయిన సమయంలో మాత్రం ఇంజినీర్లపై చిందులు వేస్తున్నారు. నాయకులు ఎందుకు నోరుమెదకపోవడం రైతులకు శాపంగా మారింది. ప్రస్తుతం కేసీ కింద 0నుంచి 150 వరకు 60,145 ఎకరాలు, 151నుంచి 304 కి.మీ వరకు 80,025 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. సాగు నీరు లేకపోవడంతో చేతికొచ్చిన పంటలు కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.


“ మల్యాల, ముచ్చుమర్రి నుంచి 850 క్యూసెక్కుల నీరు కేసీ లిఫ్ట్ చేస్తున్నాం

కేసీ కాలువకు మల్యాల నుంచి 350 క్యూసెక్కులు, ముచ్చుమర్రి నుంచి రెండు పంపుల ద్వారా 500 క్యూసెక్కులు, 0 కి.మీ నుంచి 30 కి.మీ వరకు ఉన్న ఆయకట్టుకు సుంకేసుల బ్యారేజీ నుంచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాం. పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. టీబీ డ్యాంలోని కేసీ వాటా కోసం పెట్టిన ఇండెంట్‌పై ప్రభుత్వ పరిధిలో నేడు నిర్ణయం తీసుకోవచ్చు.

– శ్రీరామచంద్రమూర్తి, జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ”

నేడు మల్లన్న వార్షిక ఆరుద్రోత్సవం

శ్రీశైలం: శ్రీశైల మహాక్షేత్రంలో స్వామి వారికి సోమవారం వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈఓ భరత్‌గుప్త తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల మాసోత్సవంలో ఆరుద్రోత్సవం నిర్వహిస్తున్నప్పటికీ ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజు ప్రత్యేకంగా వార్షిక ఆరుద్రోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయమన్నారు. సోమవారం రాత్రి మల్లికార్జునస్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల రుద్రాభిషేకం, అన్నాభిషేకం ఉంటుందని చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారికి ప్రాతఃకాల పూజల అనంతరం ఉత్తరద్వార దర్శనం, నందివాహన సేవ, గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా సుప్రభాత, మహామంగళహారతి సేవలు ఏకాంతంలో జరిపిస్తామని చెప్పారు. ఉత్సవంలో భాగంగా ఉత్సవ మూర్తులను ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుంచి వెలుపలికి తీసుకొచ్చి ఆలయ ఉత్తర భాగంలో నందివాహనంపై ఆశీనులు చేస్తామని చెప్పారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని మాడవీధుల్లో ఊరేగిస్తామన్నారు.



సూర్య పుష్పం!

మహానంది: ఉదయించే సూర్యుడు పుష్పమయ్యాడు. ఎర్రటి గులాబీలా కనిపించి ఆకట్టుకున్నాడు. ఈ దృశ్యం మహానంది మండలం బుక్కాపురం గ్రామ సమీపంలోని శ్రీ సదానంద ఆశ్రమం వద్ద ఆదివారం ఉదయం కనిపించింది.

రాజగోపుర నిర్మాణానికి రూ.25లక్షల విరాళం



ఈఓకు చెక్కు అందజేస్తున్న దివ్యజ్ఞానానంద స్వామి

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ రాజగోపుర నిర్మాణానికి అఖిల భారత తొగట వీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో గురూజీ దివ్య జ్ఞానానందస్వామి రూ.25లక్షల విరాళాన్ని ఆలయ ఈఓ రామానుజన్, చైర్మన్ పీవీ కుమార్‌రెడ్డిలకు ఆదివారం అందజేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న దివ్య జ్ఞానానందస్వామి మాట్లాడుతూ రాజగోపుర నిర్మాణానికి రూ.25లక్షలు విరాళాలు వసూలు చేసి ఇవ్వడం సంతోషించదగిన విషయమన్నారు. గతంలో కూడా గోపుర నిర్మాణానికి రూ.25లక్షలు విరాళంగా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో శాంతిరామ్ వైద్యశాల అధినేత డాక్టర్ శాంతిరామ్ అఖిలభారత తొగటవీరక్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా శ్రీనివాసులు, ట్రస్టు చైర్మన్ నరసింహులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, షోలాపూర్ సంఘం అధ్యక్షులు దేవీదాసు, పల్లాశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

● ముసుగు తొలగించరా?



దొర్నిపాడులో వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు తొలగించని దృశ్యం

దొర్నిపాడు: స్థానిక అంకాలమ్మగుడి సమీపంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు తొలగించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా కోడ్ అమలులోకి రావడంతో రాజకీయపార్టీ నాయకుల విగ్రహాలకు అధికారులు ముసుగులు వేశారు. అయితే శనివారం నాటికి ఎన్నిక కోడ్ ముగిసినా ఆదివారం సాయంత్రం వరకు ముసుగు తొలగించకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు తొలగించాలని వారు కోరుతున్నారు.

సాక్షి
కర్నూలు | సోమవారం |
జనవరి | 1 | 2018

Portal Updates:
www.sakshieducation.com
➔ PhD Course 2017-18 at Dr. NTRUHS
➔ Current Affairs - 2017 EM Video Lectures Available
➔ AP & TS Tenth Class, Intermediate Study Material Available

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవుఱ మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.
మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.
స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుదు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

SAARC

డీఎస్సీ
సోషల్ స్టడీస్
ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అలూషియన్ ద్వీపాలు
బి) కాకసమ్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్షైష్ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		


గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?



గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటు లోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

రోడ్డు భద్రతకు ట్రాన్స్‌జెండర్స్

• జిల్లా ఎస్పీ గోపీనాథ్‌జట్టి


బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎస్పీ, మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్‌జెండర్స్

కర్నూలు:

రహదారి భద్రతలో బ్రాండ్ అంబాసిడర్లుగా త్వరలో ట్రాన్స్‌జెండర్స్‌ను వినియోగిస్తామని ఎస్పీ గోపీనాథ్‌జట్టి ప్రకటించారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ భారత్.. స్వచ్ఛ కర్నూలు కార్యక్రమం నిర్వహించారు. అక్కడ కంప చెట్లు, పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని పోలీసులు, మున్సిపల్, ఆర్టీసీ సిబ్బంది, ట్రాన్స్‌జెండర్స్ కలిసి తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గోపీనాథ్‌జట్టి, మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో లింగమార్పిడి వ్యక్తులు పాల్గొని స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. రాయలసీమ జిల్లాల్లో కర్నూలు బస్టాండ్ చాలా పెద్దదని వేలాది మంది ప్రయాణికులు వస్తూ పోతుంటారన్నారు. బస్టాండ్ చుట్టూ పక్కల కంప చెట్లు, మురుగు ఎక్కువగా ఉండటం, లైటింగ్ సరిగా లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు, దారి దోపిడీలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చుట్టూ పక్కల ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులకు పోలీసులు తమ వంతు సహకారం అందిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి మాట్లాడుతూ మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలనే నినాదంతో కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా రైల్వే స్టేషన్‌లు, బస్టాండులు, మార్కెట్ యార్డులు, రైతు బజారులు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్‌లు అజ్మ తుల్లా, జగన్‌మోహన రావు, డీఎస్పీలు ఖాదర్‌బాషా, వెంకటాద్రి, గంగయ్య, సీఐలు నాగరాజరావు, సుబ్రమణ్యం, ఆర్‌ఐ రంగముని, షీ టీమ్స్ ఇన్‌చార్జ్ ఎస్‌ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ఎకో టూరిజం' అద్భుతం

ఆత్మకూరు: నల్లమల అటవీ పరిధిలో బైర్లూటి వద్ద అటవీ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎకో టూరిజం అద్భుతంగా ఉందని ఎస్పీ గోపీనాథ్ జట్టి కితాబిచ్చారు. ఆదివారం కర్నూలు నుంచి శ్రీశైలం వెళ్తూ.. మార్గ మధ్యలో ఎకోటూరిజాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. దాదాపు 4 గంటల పాటు ఆయన అక్కడే ఉండి నల్లమల అటవీ పరిధిలో సఫారి నిర్వహించారు. ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, మరొకసారి ఇక్కడి వస్తామని చెప్పారు. బైర్లూటి, నాగలూటి రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ , శంకరయ్య తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.


ఎకో టూరిజాన్ని సందర్శిస్తున్న ఎస్పీ గోపీనాథ్ జట్టి

అందరికీ శుభం జరగాలి

• వైఎస్‌ఆర్‌సీపీ నంద్యాల, కర్నూలు పార్లమెంట్ జిల్లాల అధ్యక్షులు శిల్పా, బీవై రామయ్య

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): నూతన సంవత్సరంలో అందరికీ శుభం జరగాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల, కర్నూలు పార్లమెంటరీ జిల్లాల అధ్యక్షులు శిల్పా చక్రపాణిరెడ్డి, బీవై రామయ్య ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం వారు ఓ ప్రకటనను విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని, అన్నదాతలను ఆదుకోవడానికి దేవుడు సీఎం చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఒక్క ఏడాది పాటు ఓపిక పడితే ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని, అప్పుడు సమాజంలోని అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమనం అవుతుందన్నారు.

అన్ని విధాలా మేలు జరగాలి

కర్నూలు(అగ్రికల్చర్): నూతన ఏడాది.. రైతులు, ఇతర అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలా మేలు జరగాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ కలసి రావాలని, మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో జిల్లా సస్యశ్యామం కావాలని ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తవ్వకాలకు తాత్కాలిక విరామం

• అత్యాధునిక పరికరాల కోసం ఎదురు చూపులు

చెన్నంపల్లి(తుగ్గలి): గుప్త నిధుల కోసం తుగ్గలి మండలం చెన్నంపల్లి పురాతన కోటలో చేపట్టిన తవ్వకాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఈనెల 13 నుంచి తవ్వకాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. నిధి జాడ బయటపడక పోవడంతో ప్రత్యేక పూజలు చేయించడం, కావిటీ స్కానర్లు, రెసెస్టివిటీ మీటరు సాయంతో సర్వే నిర్వహించి తవ్వకాలు జరిపినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు కోట బురుజులో సైతం తవ్వేశారు. అక్కడ పెద్ద బండరాళ్లు పడడంతో పనులకు ఆటంకం కలిగింది. దీంతో పనులు జరగడం లేదు. ఒకటి, రెండు రోజుల్లో అత్యాధునిక పరికరాలు తెప్పించి కోటలో సర్వే చేయించి దాని ప్రకారం తవ్వకాలు జరపనున్నట్లు తెలుస్తోంది. గుప్త నిధుల తవ్వకాల్లో మొదటి నుంచి ప్రభుత్వ ప్రమేయం ఉందన్న వాదన ముఖ్యమంత్రి చంద్రబాబు వాఖ్యలతో బలపడినట్లు తెలుస్తోంది. తవ్వకాలపై సీఎం ఆరా తీసి త్వరగా ముగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడంపై ప్రజలు విస్తుపోతున్నారు. పురాతన కోటలు, ఆలయాలను కాపాడాల్సిన ప్రభుత్వమే నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలకు పూనుకోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. అత్యాధునిక పరికరాల వస్తాయేమోనని కోటలో తహసీల్దార్ గోపాలరావు, వీఆర్‌ఓ కాశీరంగస్వామి, పోలీసులు ఎదురు చూస్తున్నారు.


చెన్నంపల్లి కోటలో తవ్వకాలు చేపట్టిన కోట బురుజు

నిధికాదు..రాగి రేకులే!



విభూధిమఠంలో దొరికిన రాగిరేకుల యంత్రాలను పరిశీలిస్తున్నఈఓ, ప్రధాన అర్చకులు, తరలివచ్చిన స్థానికులు

శ్రీశైలం టెంపుల్: పంచమఠాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో ఆదివారం విభూధిమఠంలో రాగి రేకుల (రక్షా రేకులాంటి) యంత్రాలు బయట పడ్డాయి. ఇవి బయట పడడంతో స్థానికులు గుప్తనిధులు దొరికాయంటూ ప్రచారం చేశారు. విషయం తెలుసుకున్న శ్రీశైల దేవస్థానం ఈఓ భరత్ గుప్త విభూధిమఠం వద్దకు చేరుకుని దొరికిన యంత్రాలను పరిశీలించారు. ఈ విషయాన్ని దేవస్థానం ఈఓ, ఉభయదేవాలయాల ప్రధాన అర్చకులు స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలియజేశారు. విభూధిమఠంలో దొరికినవి పురాతన కాలం నాటి రాగి రేకులని దేవస్థానం అధికారులు నిర్ధారణకు వచ్చారు. అలాగే స్థానిక ప్రజలు ఈ విషయం తెలియడంతో విభూధి మఠానికి తరలివచ్చి వీక్షించారు.

7న 5కే రన్

కర్నూలు(అగ్రికల్చర్): జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈనెల 7వ తేదీన 5కే రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 5కే రన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 7వ తేదీ ఉదయం 8 గంటలకు 2000 మందితో సీ.క్యాంపు సెంటరు నుంచి అవుట్‌డోర్ స్టేడియం వరకు రన్ నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్‌డీఓను ఆదేశించారు. నంద్యాల చెక్‌పోస్టు నుంచి స్టేడియం వరకు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అనంతరం జన్మభూమి లోగోతో కూడిన టీ షర్ట్‌లను కలెక్టర్ విడుదల చేశారు. సమావేశంలో సీపీఓ ఆనంద్‌నాయక్, డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Praja Sankalpa Yaatra

ప్రజా సంకల్ప యాత్ర

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



సంఘ మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె